# కవి హృదయం

శ్రీ చుగమంచి నారాయణ

అతడొక రచయిత! నిరాడంబర జీవి! మధుర మయిన కల్పనలు తన రచనలలో, కన్పించేలాగు హృదయంగమముగా చిత్రిస్తాడు! అతని రచనలు చదవని పాఠకుడు—పంపినదే తడవుగా, ముద్రించని పత్రికలూ, లేవనే చెప్పొచ్చు!

నిజంగా ఆరచనలు, సంఘాని కొకనీతి! ప్రజలకొక ఉత్సాహాన్ని కలిగిస్తుంటాయి! ఆవ్యక్తిని చూడాలని పాఠకలోకం తహతహ పడుతుంది! రచయితల సభలకు, సాహిత్య చర్చలకు రమ్మనమని ఆహ్వానాలు వస్తాయి కానీ, అతను వెళ్ల సాహసించడు! అదే అతని లోని గొప్పలోటు!

అతని రచనలకోసరం యెదురుచూచే, పత్రికలున్నాయి కానీ, అతన్ని ప్రోత్సహింపవు! అతని కలములోవున్న చురుకుదనం! అతని మాటలలో కనుపించవు.

* * *

ఒక చిన్న కథను అద్భుతమయిన సన్నివేశాలతో, మధురమయిన కల్పనలతో! ఒక పేపరులో అతని పేరుతో ప్రకటింపబడింది! మూడవనాడే, ఆపేపరు ప్రతులన్నీ ఖర్చై పోయాయి!

ప్రతి పాఠకుడూ, ఆకథలోని మాధుర్యాన్ని చవిచూచి మెచ్చుకున్నారు! ప్రతి పేపరు, ఆరచనాధావినాన్ని గురించి అద్భుతమ..న మంచి విమర్శనలు ప్రకటించాయి! దేశంఅంతా అతని రచనలలోని గొప్పతనాన్ని మెచ్చుకుంది!

ఆపేపరు వచ్చిన పదవనాడే! యింకో పేపరుతో, "——...ఆరచననాది. అది నేను రైల్లో ప్రయాణముచేస్తూ! మరచిపోయా! దాన్ని...వారు తస్కరించి ఆయనపేరుతో ప్రకటించుకున్నాడు. గొప్పరచయిత అని నమ్మిన పాఠకలోకం ఆయన్నిప్పు డేమంటుందో." అంటూ ఒకతను అతన్నిగూర్చి ప్రకటించాడు.

ఆప్రకటనచూసి తోటి పత్రికల సంపాదకులు పాఠకలోకం, అరరె అంటూ ఆశ్చర్యపోయింది.

తెలుసున్న స్నేహితులు స్వయముగా వచ్చి కనుక్కున్నారు! ఆ విషయాని కతను స్థంబించి పోయాడు! పాడులోకానికి మొఖం చూపించుటకే! సిగ్గుపడ్డాడు? ...హృదయాన్ని యెవరో కనుపడకుండా గాయపరచినట్లు కష్టపెట్టినట్లు! బాధపడ్డాడు! విచారించాడు! కలతపడ్డాడు!!

పడడూ! మరి?

ఆహృదయావేదన! ఆకనుపడనిగాయం! యెంత క్రుంగదీసిందో? ఆమనసుని??... యేమి చేయగలం?

* * *

కానీ, పాఠకలోకం!

అతని రచనలు అన్నన్ని చదివిన పాఠకలోకం! ఆతని రచనలకోసరం, యెదురుచూచే పత్రికలు! మధుర రచనలని మురిసే, రచయితలు! ఆతని స్నేహితులు!..."తస్కరించి ఆయనపేరుతో ప్రకటించుకొన్నాడ.." అన్న ఆ విషయాన్ని గురించి ఏమనుకుంటుందో!

పాపం, ఆ 'కవిహృదయం' ఆవిషయమై, యెంత బాధపడుతుందో?

ఏమో!...